Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 19 ] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER , 2021.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. Bill No. 19 of 2021

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH HIGHER EDUCATION REGULATORY AND MONITORING COMMISSION ACT, 2019.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

**Short Title and Commencement.**

**1.** (1) This Act may be called the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Act, 2021.

(2) It shall be deemed to have come into force with effect on and from the 6th August, 2021.

**Amendment of section 9-A. Act No.20 of 2019.**

**2.** In the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019, in section 9-A, for sub-section (1), the following shall be substituted, namely

"(1) In relation to the functioning of the Deemed to be University and Private University, the powers of the Commission shall be limited, -

(i) to fixing fees and regulate admissions for the Government Quota seats in the Private Universities;

Central Act No. 3 of 1956.
Central Act No. 102 of 1956

(ii) ascertaining compliance with the applicable State Laws, which are not in derogation of the Central Laws regulating such Universities/ Institutions namely, the University Grants Commission Act, 1956, the Indian Medical Council Act, 1956, etc.,".

Repeal and savings of Ordinance No. 11 of 2021.

3. (1) the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Ordinance, 2021 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh is committed to providing quality, research oriented and industry relevant higher education. Equity, quality, accessibility and affordability are critical towards fulfilling the objectives and the larger vision for higher education in the state. In pursuance of this objective, the government is amending the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act 2016 (Act No. 3 of 2016) to provide reservation of fifty percentage (50%) of seats with regards to Medical and Dental courses and minimum thirty-five percentage (35%) of seats in every other course of study, as Government quota seats for admission in Private Universities, permit the establishment of Brownfield Private Universities, and modify relevant provisions pertaining to Regulatory Authority, along with a consequential amendment to the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act 2019 ( Act No.20 of 2019).

The Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission(APHERMC) has been established to promote uniform development of quality education in higher educational institutions with particular focus on ensuring maintenance of standard of education, regulation of fee and improving service conditions of teachers. The proposed amendment to the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 will designate the APHERMC as the Regulatory Authority of Private Universities and enable the Commission to fix fees and regulate admissions for the Government Quota seats in the Private Universities.

It is, therefore, the Government have proposed to amend the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act 2019 (Act No.20 of 2019) so that it is in consensus with the amendments to the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Ordinance, 2021(A.P. Ordinance No. 11 of 2021) was promulgated by the Governor on the 4th August, 2021 which has been published in the Andhra Pradesh Gazette on the 6th August 2021 (A.P. Ordinance No. 11 of 2021).

This Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2021, నవంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 19వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2021, ఆగష్టు 6వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

9-ఎ పరిచ్ఛేదమునకు సవరణ.

2019లోని 20వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019లోని 9-ఎ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"(1) డీమ్డ్ విశ్వవిద్యాలయము మరియు ప్రైవేటు విశ్వవిద్యాలయము యొక్క నిర్వహణకు సంబంధించి కమీషన్‌కు పరిమిత అధికారాలు ఉంటాయి:

(i) ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ కోటా సీట్లకు ఫీజులను నిర్ధారించడం మరియు ప్రవేశాలను క్రమబద్ధం చేయడము.

1956లోని 3వ కేంద్ర చట్టము.

1956లోని 102వ కేంద్ర చట్టము.

(ii) అట్టి విశ్వవిద్యాలయములు/సంస్థలు, అవేవనగా విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను చట్టము, 1956, భారత వైద్య మండలి చట్టము, 1956 మొదలైన వాటిని క్రమబద్ధీకరిస్తున్న కేంద్ర చట్టాలకు విరుద్ధంగా లేని, వర్తించదగు రాష్ట్ర శాసనముల పాటింపును నిర్ధారించడం".

2021లోని 11వ అధ్యాదేశము యొక్క రద్దు మరియు వ్యావృత్తులు.

3. (1) ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

(2) ఆ విధంగా రద్దు చేయబడినప్పటికీ, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేక ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

నాణ్యమైన, పరిశోధనాత్మకమైన మరియు పారిశ్రామిక సంబంధమైన ఉన్నత విద్యను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిబద్ధమై ఉన్నది. రాష్ట్రంలో ఉన్నత విద్యకైన లక్ష్యములను మరియు ఉన్నత దృష్టిని నెరవేర్చడంలో సమానత్వము, నాణ్యత, సౌలభ్యము మరియు అందుబాటుతనము సంక్లిష్టమైనదిగా ఉన్నది. ఈ లక్ష్యాన్ని పురస్కరించుకుని, ప్రైవేటు విశ్వవిద్యాలయములను ఏర్పాటు చేయుటకు అనుమతిస్తూ, ప్రైవేటు విశ్వవిద్యాలయములలో ప్రవేశమునకైన సీట్లతో ప్రభుత్వ వాటాకైన సీట్లుగా ముప్పై అయిదు శాతమునకు (35%) మించకుండా సీట్లను ప్రత్యేకించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (2016లోని 3వ చట్టము)ను మరియు క్రమబద్ధము చేయు ప్రాధికార సంస్థకు చెందిన సంబంధిత నిబంధనలను సవరించుటకైన తదనంతర సవరణలతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019 (2019లోని 20వ చట్టము)ను ప్రభుత్వము సవరిస్తున్నది.

విద్యా ప్రమాణములను సంరక్షించడానికి, ఫీజును క్రమబద్ధము చేయడానికి మరియు అధ్యాపకుల సేవా షరతులను మెరుగుపరచాలనే ప్రధానమైన దృష్టితో ఉన్నత విద్యా సంస్థల విద్యా నాణ్యతను ఏకరీతిలో పెంపొందించి, అభివృద్ధిపరచడానికై ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషనును (ఎపిహెచ్ఇఆర్ఎమ్‌సి)ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016నకైన ప్రతిపాదిత సవరణ, ఏపిహెచ్ఈఆర్ఎమ్‌సిని ప్రైవేటు విశ్వవిద్యాలయముల క్రమబద్ధము చేయు ప్రాధికార సంస్థగా నిర్దేశిస్తూ ప్రైవేటు విశ్వవిద్యాలయములలోని ప్రభుత్వ వాటాకైన సీట్ల ప్రవేశమును క్రమబద్ధము చేయుటకు మరియు ఫీజును నిర్ధారించుటకు కమీషనుకు వీలు కల్పిస్తుంది.

అందువలన, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016నకైన సవరణలతో అనుకూలముగా ఉండేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019 (2019లోని 20వ చట్టము)ను సవరించాలని ప్రభుత్వము ప్రతిపాదించినది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 4 ఆగష్టు, 2021వ తేదీన జారీచేసిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 11వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 6 ఆగష్టు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది.

ఈ బిల్లు, పైన పేర్కొనిన లక్ష్యములను సాధించుటకు మరియు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

డా. ఆదిమూలపు సురేష్,
విద్యాశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**డా. ఆదిమూలపు సురేష్,**
విద్యాశాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.